
కూకట్‌పల్లి ప్రకాశ్‌నగర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ తదితరులు


బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే మాధవారం కృష్ణారావు తదితరులు


కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్సీ అపూర్వ చౌహాన్, ఎస్ఈ చిన్నారెడ్డి, డీసీ గంగాధర్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు




# బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

- బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పలుచోట్ల విగ్రహాలు,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలు,చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మహనీయుల అడుగుజాడల్లో పయనించి దేశ సేవ చేయాలని పిలుపునిచ్చారు. బడుగుల బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన నాయకుడు బాబూజగ్జీవన్‌రామ్ అని, నేటితరం యువత ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు.

- కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి జోన్ బృందం, నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 5


కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపల్ సర్కిల్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..


జీడిమెట్ల : చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో ఆధ్వర్యంలో..






బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కమాండెంట్ రామకృష్ణ, తదితరులు


బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సబిహాబేగం





దుండిగల్ : సాయినగర్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత సాంబశివరెడ్డి తదితరులు


దుండిగల్ : సూరారంలో జరిగిన బాబూజగ్జీవన్‌రావ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తదితరులు


హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఇంజినీర్స్ ఎంక్లేవ్‌లో బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## కాలనీ మధ్య లోంచి డ్రైనేజీ నిర్మాణాన్ని ఒప్పకోం

మియాపూర్, ఏప్రిల్ 5:దుర్వాసనతోపాటు ప్రమాదాలకు ఆస్కారం కలిగేలా కాలనీ మధ్యలో ఉంచి చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోబోమని మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియా కాలనీ వాసులు స్పష్టం చేశారు. ప్రస్తుతం చేపడుతున్న డ్రైనేజీ అలైన్మెంట్ మార్చి పనులను ముందుకు తీసుకెళ్లాలని తేల్చి చెప్పారు. తక్కువ దూరం నుంచి వెళ్లే డ్రైనేజీకి భిన్నంగా అధిక నిధులతో దూరంగా నిర్మించనున్న విధానాన్ని ఆపేయాలని కోరారు. ఆదివారం వీడియా కాలనీలో చేపడుతున్న డ్రైనేజీ పనులను కాలనీవాసులు నిలిపేశారు. అనంతరం తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇప్పటికే పటేల్ చెరువు లకు అనుసంధానంగా పటిష్ట డ్రైనేజీ ఉన్నందున దానిని విస్తరించి పనులను చేపట్టాలని అన్నారు. కాలనీ నడిమధ్యలో నుంచి డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం ద్వారా దుర్వాసనతో పాటు తాగునీటి పైపులైన్లు దెబ్బతింటాయని మ్యాన్ హోల్లతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సమ్మెట ప్రసాద్, వెంకటేశ్వరరావు, సుప్రియ, శంకర్, ఉమా కిషన్ ,విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ అవినీతి సవాళ్ల పరిష్కారానికి కృషి చేయాలి

మాదాపూర్, ఏప్రిల్ 5: కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో శనివారం ప్రజాస్వామ్యం, భారతదేశంలో ప్రస్తుత ధోరనులు వంటి అంశాలపై ఇంటరాక్టివ్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్, జర్నలిస్ట్ డా.పద్మజషా హైదరాబాద్ నల్సార్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మురళీకరణం, న్యూఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో పొలిటికల్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ అజయ్ గూఢవర్తి, నాగార్జున విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజిరెడ్డిలు విచ్చేసి మాట్లాడారు. అసమానత, పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, రాజకీయ అవినీతి వంటి సవాళ్లకు పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో ప్రగతిశీల ఆలోచనపరులు అధ్యయనం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పలువురు సీఆర్ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## 7న రాందేవ్ రావు వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 5: కూకట్‌పల్లి రాందేవ్ రావు వైద్యశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత తల్లి పిల్లల వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని వైద్యశాల సీఈఓ ఎన్.యోబు ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యశాల ప్రాంగణంలో ఈనెల 7న (సోమవారం) ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు గైనకాలజీ కన్సల్టేషన్, పీడియాట్రిక్ కన్సల్టేషన్, మమోగ్రఫీ(రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్), హెచ్ పీవీ వ్యాక్సినేషన్, జీఆర్‌బీఎస్, పాప్ స్మియర్ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అలరించిన భక్తి సంకీర్తనలు



కళాకారులు భక్తి సంకీర్తనలతో శ్రోతలను విశేషంగా అలరించారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య భావన వాహిని లో శనివారం పద్మశ్రీ, డా. శోభరాజు ఆధ్వర్యంలో శ్రీ స్వర సిద్ధి వెంకటేశ్వర స్వామి సంకీర్తనల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కుందన సంగీత నిలయం గురువు సతీశ్ సాలూరి శిష్య బృందం బి. అలేఖ్య, రామచంద్ర, అంజలి రవీంద్ర, జి. స్వప్న ప్రభాకర్ రెడ్డి, జ్యోత్స్న శ్రీశైలం, సునీత మురళీధర్ రెడ్డి, సీతమ్మ హనుమంతు, కీర్తన, సరిత, ప్రియాంక, సావిత్రి, సురేఖ, కళ్యాణి, వినోద, వాణి, ఓంకారేశ్వరి, అర్చన, సుజాత, జయశ్రీ, హిమజ, శ్యామల,లావణ్య, లక్ష్మి పతి, ఆకాశ్, గోపాల్ సంయుక్తంగా మహాగణపతిం అనే గణేశా స్థితితో ప్రారంభించి సరస్వతి నిను అంటూ కొనసాగిస్తూ, కంటి శుక్రవారం, అదివో అల్లదివో, చక్కని తల్లికి, కొండలలో నెలకొన్న, వినరో భాగ్యము, అన్ని మంత్రములు, కట్టెదురా వైకుంఠం, అంతయు నీవే, ముద్దుగారే యశోద, చిత్తజ గరుడ, క్షీరాబ్ధి కన్యకకు వంటి ప్రసిద్ధి చెందిన అన్నమయ్య సంకీర్తనలను పాడారు. దీనికి తబల ప్రశాంత్, కీబోర్డ్ పవన్‌కుమార్ వాయిద్య సహకారం అందజేశారు. అనంతరం కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు. స్వామి వారికి తీర్థ ప్రసాద వితరణ చేశారు. – మాదాపూర్, ఏప్రిల్ 5

# పనికిరాని వస్తువులు సేకరణ



కూకట్‌పల్లి సర్కిల్లో పనికిరాని వస్తువులను సేకరిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

### కూకట్‌పల్లి సర్కిల్ లో ప్రజల నుంచి మంచి స్పందన
### ప్రతి శనివారం స్పెషల్ డ్రైవ్

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 5: ఇంట్లో పనికిరాని వస్తువులు ఉన్నాయా?వాటిని జిహెచ్ఎంసీ వాహనాలలో వేయండి...మేము తీసుకెళ్లి అవసరమైన వారికి అందజేస్తామని కూకట్పల్లి సర్కిల్ (జీహెచ్ఎంసీ) అధికారులు చేపట్టిన వినూత్నకార్యక్రమానికి మంచి స్పందన లభించింది. కూకట్‌పల్లి జెడ్సీ అపూర్వ చౌహాన్, డీసీ గంగాధర్ పర్యవేక్షణలో శనివారం సర్కిల్ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ లోని బృందావన్ కాలనీ, కూకట్పల్లి డివిజన్‌లోని వెంకట్రావునగర్, ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లోని ఆర్ ఆర్ కాలనీ, బాలానగర్ డివిజన్ లోనీ బాలానగర్‌లో ప్రత్యేక వాహనాలతో ఇంటింటికి తిరుగుతూ పనికిరాని వస్తువులను సేకరించారు. ఇంట్లో పనికిరాని కుర్చీలు, టేబుల్స్, పరుపులు ఇతర వస్తువులు, దుస్తులను ప్రత్యేక వాహనాల్లో సేకరించారు. ఈ విషయంపై సర్కిల్ ఎస్‌డబ్ల్యూఎం డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇంట్లో పనికిరాని వస్తువులను తీసుకెళ్లి ఖాళీ ప్రదేశాలలో వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, వర్షం నీటి కాలువల్లో వేయడం వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి ముంపు సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇంటింటికి తిరిగి పనికిరాని వస్తువులను సేకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా.. మంచి స్పందన లభించింది అన్నారు. ఈ సేకరించిన వస్తువులలో ఉపయోగపడే వాటికి అవసరమైన వ్యక్తులకు అందించడం జరుగుతుందని, పూర్తిగా పనికిరాని వస్తువులు ఉంటే వాటిని డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇదే తరహాలో అన్ని కాలనీల్లో ప్రతి శనివారం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించడం జరుగుతుందని, ఆయా కాలనీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## ఒకరి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5: జీవితంపై విరక్తి చెంది ఓ వృద్ధుడు ఇంట్లో ఉన్న చెదలు నివారణ మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఏపీ విశాఖపట్నం జిల్లా నక్కపల్లి ప్రాంతానికి చెందిన కొత్త నూకయ్య శెట్టి(61) గత కొంతకాలం కిందట తన భార్య, ఇద్దరు కూతుర్లతో కలిసి నగరానికి వలస వచ్చి కుత్బుల్లాపూర్ గణేశ్ హౌసింగ్ సొసైటీ కాలనీలో ఉంటున్నాడు. ఇద్దరు కూతుర్ల వివాహానంతరం తన భార్య రజినితో కలిసి కాలం వెళ్లారు. గత కొంతకాలంగా జీవితంపై విరక్తి చెందుతుండగా శుక్రవారం రాత్రి ఇంట్లో ఉన్న చెదలు పురుగుల నివారణ మందు సేవించడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్: తన పిల్లలు ఆడుకుంటుండగా షటిల్ కాక్ చెట్టుపై పడటంతో తీసేందుకు కేబుల్ వైర్‌తో ప్రయత్నించగా పైన ఉన్న 11 కేవీ వైర్‌కు తగిలి వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం..ఏపీ ఈస్ట్‌గోదావరి సామర్లకోటా మండలం పోవారా గ్రామానికి చెందిన పిల్లి శేషుకుమార్ (42) గత కొంతకాలం కిందట నగరానికి వలస వచ్చి జీడిమెట్ల వెన్నెల గడ్డలో నివాసముంటూ మూసాపేట్ జిల్లా రిజిస్టర్ కార్యాలయం సమీపంలో డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శుక్రవారం ఇంటి ముందు పిల్లలతో షటిల్ ఆడుతుండగా కాక్ చెట్టుపై పడింది. దాన్ని తీసేందుకు మరో కేబుల్ వైర్‌తో ప్రయత్నించగా.. చెట్టుపై ఉన్న విద్యుత్ వైర్లకు తగిలి కరెంట్ షాక్‌తో శేషుకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విరిగిన ఆర్టీసీ బస్సు ఎక్సెల్

దుండిగల్, ఏప్రిల్ 5: ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న మోరీలోకి దిగడంతో ముందు చక్రాల ఎక్సెల్ విరిగింది. ఈ ఘటనలో బస్సు ముందు టైర్లు రెండు ఊడిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 20 మంది వరకు ప్రయాణికులు ఉన్నట్టు తెలుస్తుంది. ఎవరికి ఏం కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఆర్టీసీ బస్సును జేసీబీతో పక్కకు జరిపారు. వివరాల్లోకి వెళితే మియాపూర్-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(ఏపీ 11 జెడ్ 6989) సర్వీస్ నంబర్ 191, శనివారం సాయంత్రం బాచుపల్లి నుంచి నగరంలోని వేగురాకు వెళుతుండగా, బాచుపల్లిలోని రాజీవ్ గాంధీనగర్ మూలమలుపు వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న డ్రైనేజీ కాల్వలోకి వెళ్లింది. ఈ ప్రమాదంలో ఎక్సెల్ విరగడంతో ఒక్కసారిగా ముందు చక్రాలు రెండు ఊడిపోయి బస్సు భూమిలోకి దిగబడింది. వెంటనే సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రోడ్డుపై నిలిచిన బస్సును జేసీబీ సహాయంతో పక్కకు జరిపించారు. బస్సు ప్రమాదానికి గురైన సమయంలో 20 మంది ప్రయాణికులు ఉండగా.. ఎవరికి ఎటువంటిది జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.


ఆర్టీసీ బస్సు ముందు చక్రాలు ఊడిపోయిన దృశ్యం

## ఆకట్టుకున్న భజరామం నృత్య ప్రదర్శన



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో భాగంగా అభినయ వాణి నృత్య నికేతన్ నాట్య గురువులు బాలాత్రిపురసుందరి శిష్య బృందం చే 'భజ రామం' శ్రీరామచంద్రమూర్తిపై వివిధ వాగేయకారులు రచించిన రామకీర్తనలను నృత్య రూపంలో ప్రదర్శించారు. రామాయణ శబ్దం, తక్కువేమి మనకు నగుమోము, మా రామచంద్రునికి, కోదండ రాముడవై, కొలువై ఉన్నడే అంశాలను సంయుక్త, శశికళ, దీక్షితులు, నేత్ర, ప్రియా హాసిని, అంబికా, చరణ్, అనన్య, సంజన, ఇషితా, ఐశ్వర్యలు ప్రదర్శించి మెప్పించారు. – కొండాపూర్, ఏప్రిల్ 5

## చదువు కోసం లయన్స్ క్లబ్ చేయూత

మాదాపూర్, ఏప్రిల్ 5: విద్యను అభ్యసిస్తూ ఫీజు చెల్లించడంలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు వి.భావన(6వ తరగతి), వి.సాయి నిఖిల్(4వ తరగతి) విద్యను అభ్యసిస్తున్నారు. పరిస్థితుల దృష్ట్యా వారి కుటుంబం స్కూల్ ఫీజు చెల్లింపులో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ శనివారం హుడా కాలనీలోని లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ కార్యాలయంలో రూ. 20వేల చెక్కును సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ శ్యామల చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. పేద వారికి సాయం అందజేయడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ సభ్యులను కార్పొరేటర్ అభినందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజశేఖర్, మారం ప్రసాద్ పాల్గొన్నారు.

## గంజాయి తాగుతున్న నలుగురి అరెస్ట్

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 5:గంజాయి తాగుతున్న నలుగురు యువకులను అరెస్ట్ చేసి..రెండు గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు తెలిపిన ప్రకారం... శుక్రవారం సాయంత్రం కేపీహెచ్‌బీ కాలనీ 7వ పేజ్‌లోని గెలాక్సీ వైన్ షాప్ వెనకాల ఖాళీ స్థలంలో కొందరు వ్యక్తులు గంజాయి తాగుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించిన నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో తాళ్లూరి హర్షిత్ సూర్యసాయి, అన్నంరెడ్డి శంకర్, దొడ్డ ప్రశాంత్, బొడ్డు సాయిమణిరామ్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు గ్రాముల గంజాయి, 4 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

**IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI**
**O.S.No. 193 of 2022**

**Between:**
Nimma Mahipal Reddy, S/o. N. Papi Reddy, Aged about 58 years, Occ: Business, R/o. H.No. 1-1-265/13A, Srinivasa Nagar Colony, Kapra, ECIL, Medchal-Malkajgiri District. ...Plaintiff

**AND**

P. Santhoshi & others. ...Defendant

To
1) Manne Vani, W/o. Manne Ananda Rao, Aged about 42 years, Occ: Housewife, R/o. H.No. 10-39/1, Raju Colony, Kukatpally, Tirumalagiri, Hyderabad-500 042.
2) Vaida Ramadevi, W/o. Vaida Srinivas, Aged about 47 years, Occ: Housewife, R/o. H.No. 8-43/21/2/B, Srinivasa Colony, Near Ayyappa Temple, Boduppal Village, Mediaplly Mandal, Medchal-Malkajgiri District-500 039. ...Respondents

**PUBLIC NOTICE**

Take notice that the petitioner filed suit in O.S.No. 193/2022 for seeking specific performance of the suit agreement in respect of the suit property i.e., All that the Semi Finished Flat Nos. 102 and 103 in the 1st Floor of Sri Sai Sadan Apartments with plinth area 2200 Sft. (i.e., 1100 Sft. each) including common area and Car Parking area of 160 Sft. (i.e., 80 Sft. each) along with undivided share of land admeasuring 90 Sq.yards or 75.24 Sq.meters (i.e., 45 Sq.yards each out of land admeasuring 685 Sq.yards, 573 Sq.meters premises bearing No. 2-4-128/48/8 on Plot No. 48/B in Sy. No. 62, situated at Uppalkalan under GHMC Uppal Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District with the following boundaries: **North:** 40 Feet wide Road, **South:** Plot No. 48/A, **East:** Plot No. 47/B and **West:** Plot No. 47 boundaries for Semi-finished Flat Nos. 102 and 103 in First Floor, **North:** Open to Sky, **South:** Open to Sky, **East:** Open to Sky and **West:** Staircase & 7' wide Balcony in which you are impleaded Defendant No. 2 and 3 in O.S.No. 193 of 2022, I.A.No. 779 of 2024 in O.S.No. 193 of 2022 in which you are impleaded Respondent No. 2 and Respondent No. 3 are since you have been avoiding to receive the notice in the suit in I.A.No. 779 of 2024. The Hon'ble Court permitted the Plaintiff take out paper notice to you and accordingly, this notice is being given that I.A.No. 779 of 2024 in O.S.No. 193/2022 posted on 22-04-2025 at 10-30 AM for your appearance and written statement, are you do not appear on the said date, you would be set ex-parte and ex-parte order would be passed by the Hon'ble Court. Hence, this notice vith the permission of the Hon'ble Court in I.A.No. 779/2024.

**J. KONDA REDDY, Advocate**
15-4-90, Osmanshahi, Gowliguda, Hyderabad,
**Cell No. 9441041913, 9381166141.**